# బోరంచలో ఘనంగా 'సీఎం కప్ 2026' క్రీడా కార్యక్రమాలు ప్రారంభం

**నారాయణ ఖేడ్, జనవరి 21(సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండల పరిధిలోని బోరంచ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఘనంగా "సీఎం కప్ 2026" గేమ్స్ ప్రారంభోత్సవాలు జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్



స్వామి ముఖ్య అతిథిగా హాజరై కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ పోటీల ప్రారంభాన్ని నిర్వహించారు. ఈ క్రీడా కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, గ్రామ వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, గ్రామ పెద్దలు, స్థానికులు, యువత, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప మాట్లాడుతూ, "యువతలో క్రీడా అభిరుచిని పెంపొందించడం, శారీరక మరియు మానసిక ఆరోగ్యం కోసం ఈ విధమైన కార్యక్రమాలు అవసరం. యువతకోసం మేము ఎల్లప్పుడూ సాకారం అవుతాము" అని అన్నారు. క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా సాగి, గ్రామ వాసులు, విద్యార్థులు, క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ఘనత చాటుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా ఆత్మను పెంపొందించడంలో ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ స్వామి, పాఠశాల ఉపాధ్యాయులు బృందం,పాఠశాల పీఈడి రవికుమార్ గ్రామ పెద్దలు గ్రామస్థులు యువత యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరవెల్లిలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ ఘన ప్రారంభం

**వట్పల్లి, జనవరి 21( సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్**)వట్పల్లి మండలంలోని మరవెల్లి గ్రామంలో శ్రీకృష్ణ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. డొనేటర్ పట్లోళ్ల శివ శరణ్ సహకారంతో, సర్పంచ్ చిన్నపట్ల మల్లేశ్వరమ్మ–



సంగమేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన, స్పోర్ట్స్ క్లబ్ జెండా ఆవిష్కరణ, కాగడ జ్యోతి ప్రదర్శన ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం పరమేశ్వర్ పటేల్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తేనే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమని పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్‌లో 20కి పైగా జట్లు పాల్గొనగా, ఫైనల్ పోటీ రేపు జరగనుంది. ముఖ్య అతిథిగా నైనా సోహల్ హాజరై విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో కేరూర్‌లో విద్యుత్ సమస్య పరిష్కారం

**వట్పల్లి జనవరి 21(సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ.**



**సంగమేశ్వర్)**
సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం కేరూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను గ్రామ సర్పంచ్ పెద్దపట్ల కార్తీక్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు. మంత్రి గారి చొరవతో గ్రామంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ బిగించి ప్రజల విద్యుత్ ఇబ్బందులను తొలగించారు. ఈ కార్యక్రమంలో కేరూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఉపసర్పంచ్ రాములు, వార్డు సభ్యులు కృష్ణ, పాపయ్య, అడివయ్య, కవిత గోపాల్, చంద్రయ్య, చెన్న గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కుమార్, ప్రభాకర్, విద్యుత్ అధికారులు సతీష్‌తో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మెథడిస్ట్ ప్రార్థన మందిరం 19వ వార్షికోత్సవ పోస్టర్ విడుదల

## – జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్

**మనూర్ జనవరి 21(సందేశం టైమ్స్:**



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా మనూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఉన్న మెథడిస్ట్ ప్రార్థన మందిరం 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన పోస్టర్?ను జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సోదరులు, ప్రార్థన మందిరం బాధ్యులు శ్రీనివాస్, వామన్, లక్ష్మణ్, సామెల్ పాల్గొనగా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హన్మండ్లు, నారాయణఖేడ్ మున్సిపల్ 8వ వార్డు బీఆర్ఎస్ నాయకులు తుకారాం, యువ నాయకులు సందీప్, కార్తీక్, రాజు, శివాజీ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# హరీష్ రావుపై సిట్ విచారణ తీరుపై బీఆర్ఎస్ ఆగ్రహం


**నారాయణఖేడ్ జనవరి 21(సందేశం టైమ్స్:** సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)సంగారెడ్డి జిల్లా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుపై జరిగిన సిట్ విచారణ తీరును ఖండిస్తూ ఆయనకు మద్దతుగా నారాయణఖేడ్‌లోని బీఆర్?ఎస్ పార్టీ కార్యాలయంలో జి ఎం ఆర్



ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్?ఎస్ పార్టీ నాయకులు గుబ్బపు మచ్చేందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరీష్ రావు నిప్పులాంటి నాయకుడని, పారదర్శక పాలన అందించిన ప్రజా నాయకుడిపై ముందస్తు నోటీసులు లేకుండా విచారణ పేరుతో వేధింపులు చేయడం సరికాదన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా చివరకు క్లీన్ చిట్?తో బయటకు వచ్చే నాయకుడు హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ అవినీతి, దోపిడీపై బీఆర్?ఎస్ గొంతులు సింహంలా గర్జిస్తూనే ఉంటాయని, రాష్ట్ర ప్రజల పక్షాన అడుగడుగునా ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ అనుముల మారుతి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, కంగ్టి మండల బీఆర్?ఎస్ అధ్యక్షులు గంగారం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ అమర్య నాయక్, సుక్కల్తీర్థ్ సర్పంచ్ నీలేష్, పలువురు మాజీ సర్పంచ్లు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి -అడిషనల్ కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి, జనవరి 21సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)** సంగారెడ్డి జిల్లా లో భూభారతికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని



అడిషనల్ కలెక్టర్ మాధురి తహసిల్దార్లకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్?లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో భూభారతి దరఖాస్తుల పురోగతి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పూర్తి పారదర్శకతతో పనులు చేపట్టాలని, మండలాల వారీగా ప్రతిరోజూ పురోగతి నివేదికలు అందించాలని సూచించారు. అలాగే (ఎస్ ఐ ఆర్ )లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ఏఈఆర్?వో వారీగా రోజువారీ నివేదికలు సేకరించి సమీక్షించాలని ఆర్డీవోలకు ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, ఆర్డీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్--2026కు విద్యార్థుల భారీ సందడి

**సంగారెడ్డి జనవరి 21(సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్**)సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఎస్సీఈఆర్టీ, ఎ×వీ బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దక్షిణ భారత విజ్ఞాన ప్రదర్శన--2026 (ఎస్ఐఎస్ఎఫ్--2026) సంగారెడ్డి జిల్లా ఆర్?సీపురం మండలం కొల్లూర్?లోని గౌడియం స్కూల్ క్యాంపస్?లో




ఉత్సాహంగా కొనసాగుతోంది. జనవరి 19న ప్రారంభమైన ఈ విజ్ఞాన ప్రదర్శన మూడో రోజు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల భారీ సందర్శనలతో కళకళలాడింది. దక్షిణ భారతదేశానికి చెందిన ఆరు రాష్ట్రాల విద్యార్థులు తమ వినూత్న విజ్ఞాన ప్రాజెక్టులను ప్రదర్శించగా, స్మార్ట్ దోమల నివారణ జాలం, సెన్సార్లతో అగ్ని ప్రమాద నివారణ, సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం, వ్యర్థాల నిర్వహణ వంటి ప్రాజెక్టులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. నిపుణులైన న్యాయనిర్ణేతలు ప్రాజెక్టులను మూల్యాంకనం చేయగా, ఇంటరాక్టివ్ సెషన్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మూడో రోజున తెలంగాణలోని 7 జిల్లాలకు చెందిన 187 పాఠశాలల నుంచి సుమారు 10,173 మంది విద్యార్థులు ప్రదర్శనను సందర్శించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విజ్ఞాన ప్రదర్శన విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, అనుభవాత్మక అభ్యాసం, వినూత్న ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడుతోందని పేర్కొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయనిధి గొప్ప వరం

## – గ్రామ సర్పంచ్ బీరప్ప

**నారాయణఖేడ్ జనవరి 21(సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి టీ. సంగమేశ్వర్)**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం బోరంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామానికి చెందిన మొల్ల బిపాషాకు అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎలచవతీతీచసి



చెక్కును లబ్ధిదారుకు అందజేశారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి. సంజీవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్ చేతుల మీదుగా చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేద, బాధిత కుటుంబాలకు ప్రభుత్వమే అందిస్తున్న గొప్ప వరమని పేర్కొంటూ, అవసర సమయంలో తక్షణ సాయం అందించడమే దీని ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు

# గర్భిణీలు, బాలింతలకు వరంగా మారిన అమ్మఒడి 102 వాహన సేవలు



సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా గర్భిణీ మరియు బాలింత మహిళలకు సురక్షిత రవాణా అందించడంలో అమ్మఒడి 102 వాహన సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉమ్మడి నల్గొండ జిల్లా 102 వాహన ప్రోగ్రాం మేనేజర్ షేక్ సలీం తెలిపారు. జిల్లాలో మొత్తం ఎనిమిది 102 వాహనాల ద్వారా గర్భిణీ అయిన నాటినుంచి కాన్పు అనంతరం తల్లి--బిడ్డలను క్షేమంగా ఇంటికి చేర్చే వరకు నిరంతర సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల నేటల్ చెక్?అప్స్, వైద్య పరీక్షలు, టీకాల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, సబ్ సెంటర్లకు గర్భిణీలను సురక్షితంగా తీసుకువెళ్లి తీసుకురావడం ద్వారా ప్రసవ సమయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ముందస్తు ఫాలోఅప్?తో ప్రతి గర్భిణీ మహిళ డేటాను సేకరించి రక్తహీనత, శిశువు కదలికలు వంటి అంశాలను పర్యవేక్షించడం వల్ల మాతా శిశు మరణాల రేటు తగ్గుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలనే లక్ష్యంతో ఆశా వర్కర్లు 102 సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా 102 వాహన సూపర్వైజర్ షేక్ మామ్ పాషా, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి స్వాములకు ఘనంగా అన్నదాన కార్యక్రమం

అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి దీక్ష చేపట్టిన (మాలధరించిన) 30 మంది స్వాములు పీఠం ఏర్పాటు



చేసుకుని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్ష చేపట్టిన స్వాములు అన్నప్రసాద వితరణ అనంతరం బిక్ష స్వీకరించారు. కార్యక్రమంలో గురు స్వామి పులుసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులతో స్వాములు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. అలాగే అన్నదానానికి సహకరించే దాతలు మరింతగా ముందుకు రావాలని కోరారు. మాలధారణ చేసిన స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించాలన్నారు. అన్నదాతలుగా వ్యవహరిస్తున్న వారిపై శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీక్ష చేపట్టిన స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో టిబిజెఏ కమిటీ సమావేశం

**ఖమ్మం, జనవరి 20 :** టిడబ్ల్యూజేఎఫ్ అనుసంధానంతో తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టిబిజెఏ) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం జిల్లా పట్టణ కేంద్రంలో



నిర్వహించారు. ఈ సమావేశంలో టిబిజెఏ ఖమ్మం జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఎలుగోటి వెంకట్ లు కలిసి, జిల్లా కోశాధికారిగా కే. శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులుగా ఎన్. రాకేష్, షేక్ సోందుమియా, సహాయ కార్యదర్శిగా సి. హెచ్. రాంబాబులను ఏకగ్రీవంగా నియమించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి ఆర్వపల్లి నగేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీడియో జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు వెంకట్, షేక్ మీరా, అలీమ్, రామచందర్, షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

